కర్నూలు | నంద్యాల
వార్త
24 సెప్టెంబర్ 2025 బుధవారం పేజీలు 4

# శ్రీశైలంలో రెండవరోజు దసరా మహోత్సవాలు..

: బ్రహ్మచారినిగా భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి



**శ్రీశైలం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
శ్రీశైలంలో దసరా మహోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి రెండోరోజులో భాగంగా నేడు బ్రహ్మచారిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై బ్రహ్మచారిని అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి బ్రహ్మచారిని అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు మయురావాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్స వానికి బయలుదేరగా ఉత్స వమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్స వంగా విహారించగా గ్రామోత్స వంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్స వ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గ్రీన్ కోను సందర్శించిన కలెక్టర్

: భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచన

**కర్నూలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**



ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండా వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సందర్శించారు.. గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్ లోని అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్, పవర్ హౌస్ తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి, పంపింగ్ ప్రక్రియల గురించి జిల్లా కలెక్టర్ కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.1680 మెగావాట్ల సామర్థంతో ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు అతిపెద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అని, 4000 మెగావాట్ల సౌర మరియు 1000 మెగావాట్ల పవన సామర్థంతో కలిపి మొత్తం 6680 మెగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని గ్రీన్ కో అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఎగువ జలాశయానికి వెళ్లి, అక్కడ పక్కనే ఉన్న 700 మెగావాట్ల పిన్నాపురం సౌర విద్యుత్ కేంద్రాన్ని వీక్షించారు. సౌర మాడ్యూల్ సామర్థ్యాలు, పవన టవర్ల నిర్మాణ విధానాల గురించి చర్చించారు. పవర్‌హౌస్ పెన్‌స్టాక్ వ్యవస్థ ద్వారా నీరు ఎలా ప్రయాణిస్తుందో ఆమె ఆసక్తిగా పరిశీలించి, పెన్‌స్టాక్‌లు, ఎగువ ఇన్‌టేక్ నిర్మాణాలను కూడా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత, భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటంతో పాటు పనులు సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవాలని గ్రీన్ కో యాజమాన్యానికి సూచించారు. సమర్థవంతమైన భూ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక సమస్యలను ముందుగానే పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్ట్ పనితీరులో వినూత్నమైన, స్థిరమైన ఇంజనీరింగ్ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ పిడి శ్రీనివాసరావు, ఏపీడీ శ్రీనివాస్ నాయుడు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్, పాల్గొన్నారు

# ప్రైవేటీకరణ.. పెద్ద కుట్రా..!?

: తెల్లకోటుకు.. ఖద్దర్ బ్రేకులు

: ప్రభుత్వ కళాశాలలను.. ప్రైవేట్‌కు కట్టబెడుతున్నారా..?

: ప్రజల సంపద దోపిడీ.. డబ్బుంటేనే వైద్యం..?





**కర్నూలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఒంటిపై తెల్లటి ఆప్రాన్.. మెడలో స్టెతస్కోప్.. డాక్టర్ అనే పిలుపు.. ఈ గౌరవం తమ పిల్లలకు దక్కాలని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు కలలుగంటారు. ఇలాంటి ఎందరో తల్లిదండ్రులు, విద్యార్థుల తెల్లకోటు కలలకు ఖద్దర్ నాయకులు బ్రేక్ లు వేసి వారికి ఉరితాడు బిగించారు. తాను సీఎంగా ఉండగా ఎన్నడూ ప్రభుత్వరంగంలో వైద్యకళాశాలల ఏర్పాటుకు కృషిచేయని చంద్రబాబు గత వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేపట్టిన వైద్యకళాశాలలపై ఏకంగా పెద్ద కుట్రకు తెరతీశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పీపీపీ పేరిట ఈ కళాశాలలను అస్మదీయులకు పప్పుబెల్లాల్లా కట్ట బెట్టటానికి సిద్ధమయ్యారు. ఇందుకోసం బడుగు, బలహీ నవర్గాల ప్రజల ఆరోగ్యానికి భరోసా లేకుండా చేయడంతో పాటు, విద్యార్థుల బంగారు భవిష్యత్తు ను చిదిమేస్తున్నారని సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ వైద్యకళా శాలలను పీపీపీలో నిర్వహించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపిన క్రమంలో విమర్శలు హోరెత్తుతున్నాయి.ప్రజల సంపద దోపిడీ..! సంపద సృష్టించి సంక్షేమం అమలు చేస్తానని ఎన్నికలకు ముందు చంద్రబాబు, తనయుడు ప్రగల్బాలు పలికారు. గద్దెనెక్కాక సంక్షేమానికి కత్తెరవేసి పేదలను నిలువునా దగాచేయడమే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ముసుగులో ఏకంగా ప్రజల సంపదనే దోపిడీచేసే కార్యక్రమాలకు తెరతీశారు. ప్రభుత్వం రూ.వేలకోట్లు ఖర్చు చేసి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న మార్కాపురం, మదనపల్లె, ఆదోని, పులివెందుల కళాశాలలు, బోధనాస్పత్రులను ఏకంగా 60 ఏళ్లకు పైగా లీజుకు ఇవ్వడానికి బరితెగించారు. కళాశాలలను దక్కించుకున్న పెట్టుబడిదారులు వైద్యసేవలకు పేదల నుంచి ముక్కుపిండి డబ్బు వసూలు చేసుకునే హక్కు కల్పిస్తున్నారు. గత ప్రభుత్వం ఒక్కో కళాశాలను 50 ఎకరాలకుపైగా భూమిలో నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇప్పుడు నిర్వహణ బాధ్యతలు దక్కించుకు నేవారికి ఎకరం భూమిని కేవలం తక్కువ ధరకే ప్రభుత్వం లీజుకు ఇవ్వబోతోంది. ఈ లెక్కన పరిశీలిస్తే రూ. వందల కోట్ల విలువ చేసే భూములను పెట్టుబడిదారులకు ఎంత చవకగా అప్పగిస్తోందో అర్థమవు తుంది. డబ్బుంటేనే వైద్యం..? ప్రైవేట్ వ్యక్తుల అజమాయిషీలో నడిచే వైద్యకళాశాలలకు అనుబం ధంగా ఉండే బోధనాస్పత్రు ల్లో పేదలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యసేవలు అందవు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిస్తే ఓపీ, ఐపీ, రోగనిర్ధారణ, అవయవాల మార్పిడి వంటి పెద్ద శస్త్ర చికిత్సలు సైతం పేదలకు పూర్తి ఉచితంగా అందేవి. పీపీపీలో ప్రైవేట్ కు ఇచ్చేస్తున్న నేపథ్యంలో ఇన్వేషంట్, రోగనిర్ధారణ, మందు బిళ్లలకు ప్రజల నుంచి యాజమాన్యం డబ్బు వసూలు చేసుకునే వీలు కల్పించారు. సగం మెడిసిన్ సీట్లను కూడా ప్రైవేట్ వైద్యకళాశాలల్లో మాదిరిగానే అమ్ముకోవ దానికి అవకాశం ఇచ్చారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉండగా కొత్త వైద్యకళాశా లల్లో సెల్ఫ్ఫైనాన్స్ మెడిసిన్ సీట్ల విధానాన్నే రద్దుచేస్తామని ఎన్నికలకు ముందు టీడీపీ హామీలిచ్చింది. అధికారం చేపట్టిన వంద రోజుల్లో సెల్ఫ్ఫైనాన్స్ సీట్ల జీవోలను రద్దుచేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. గద్దెనెక్కాక విద్యార్థులను



వంచించారు. సెల్ఫ్ఫ నాన్స్ కోటా ఎత్తేయకపోగా.. ఏకంగా ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్ కు కట్టబెడుతున్నారు.



చంద్రబాబు విధానమే ప్రభుత్వ వైద్యకళాశాలలకు వ్యతిరేకం.. బుట్టా ప్రతుల్ వైసిపి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు చంద్ర బాబు విధానమే ప్రభుత్వ వైద్య కళాశాలలకు వ్యతిరేకం. ఆయన పాలనలో ప్రభుత్వ వైద్యకళాశాలలు ఏర్పాటు చేసిన దాఖలాలే లేవు. కార్పొరేట్ వైద్యకళాశాలలకే ఎప్పుడూ మొగ్గు చూపారు. ఎంబీబీఎస్, పీజీ ఫీజులు అమాంతం పెంచి ప్రైవేట్ కాలేజీలకు మేలుచేశారు. వైద్యవిద్య వ్యాపారాన్ని ప్రోత్స హించారు. ఆయన పాలనలో ప్రభుత్వ వైద్యకళాశాలలు ఏర్పాటవుతాయని ఆశించడం ప్రజల తప్పే అవుతుంది. వెనుకబడిన వర్గాలకు అన్యాయం.. డి.నజీర్ అహ్మద్ మునిసిపల్ వైస్ చైర్మన్, వైసిపి యువజన నియోజక వర్గ అధ్యక్షులు కూటమి ప్రభుత్వం తీసుకున్న వైద్యకళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తీవ్రనష్టం చేకూరుస్తుంది. ఈ వర్గాల పిల్లలకు వైద్యవిద్యను దూరం చేయడంతోపాటు, ఉచిత వైద్య చికిత్స లను దూరం చేస్తుంది. కరోనా అనంతరం ప్రతి జిల్లాలో ఉచితంగా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ప్రభుత్వరంగంలో కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు ప్రోత్సా హం ఇస్తోంది. అయితే రాష్ట్రంలో మాత్రం కూటమి ప్రభుత్వరంగంలోని కళాశాలలను ప్రైవేట్ కు అప్పగిస్తుండటం విడ్డూరంగా ఉంది.

## చిన్నపాటి వర్షానికి కారుతున్న బస్టాండ్ భవనం

**ప్యాపిలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**





ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రాంగణాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. బస్టాండ్ భవనాలు చిన్నపాటి వర్షానికి కారుతున్నాయి. భవనాలు నిర్మించిన అనతికాలం లోనే పగుళ్ళు ఇస్తున్నాయి. మరమ్మత్తుల కోసం వ్యయం చేసిన నిధులు వర్షం పాలవుతున్నాయి. పాలకులు మాత్రం బస్టాండ్లను అలంకార ప్రాయంగా మార్చారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల బస్టాండులలో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి కారుతున్న ప్యాపిలి బస్టాండ్ దుస్థితిపై కథనం. జిల్లాలో అతి పెద్ద మండలమైన ప్యాపిలి కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ భవనం చిన్న పాటి చినుకులకు కారుతోందని ప్రయాణికులు చెప్పుతున్నారు. 2023 సంవత్స రంలో 67 లక్షలతో బస్టాండ్ బిల్డింగ్‌కు మరమ్మత్తులు చేశారు. రెండేళ్ల క్రితం అందంగా తీర్చిదిద్దిన బస్టాండ్ ను అప్పటి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ప్రారంభించి రెండు సంవత్స రాలలోనే భవనం నేడు వాన నీటితో చినుకుల మయంగా మారింది. బస్టాండ్ లో కరెంటు కూడ లే కచీకటిమయంగా మారిందని ప్రజలు చెప్పుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న దుస్థితికి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యమని ప్రయాణికులు భావిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ భవనం పైకప్పు మరమ్మత్తులు చేయించి వాననీళ్లు కాంకుండ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

## ఆసుపత్రిలో జన్మించిన శిశువులకు వెంటనే జనన సర్టిఫికెట్లు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల హాస్పటల్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**
ఆసుపత్రులలో జన్మించిన ప్రతి నవజాత శిశువుకు వెంటనే జనన ధ్రువ పత్రం జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంభంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ- ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం మరియు జనన, మరణ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఇకపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో శిశువు జననం జరిగిన వెంటనే ఆసుపత్రి ద్వారానే రిజిస్ట్రేషన్ పూర్తి అవ్వాలని,తల్లిదండ్రులు ధృవపత్రం కోసం తిరగాల్సిన అవసరం లేకుండా వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం ద్వారా ప్రతి శిశువు పుట్టిన రోజునే అధికారిక రికార్డుల్లో నమోదు కావడంతో భవిష్యత్తులో చదువు, ఆధార్. రేషన్‌కార్డు, పాస్‌పోర్ట్ వంటి అవసరాల కోసం ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఆసుపత్రి వార్డులో జనన...మరణ నమోదు సిబ్బందిని ఉంచి, జననం జరిగిన వెంటనే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తల్లిదండ్రుల నుండి అవసరమైన సమాచారం సేకరించి డిజిటల్ రికార్డుల ఆధారంగా తక్షణమే సర్టిఫికెట్ జారీ చేయాలన్నారు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన జననాలకు సంభంధించి శిశువు పేరును ఆదే రిజిస్ట్రేషన్ నంబరుకు 15 సంవత్స రాల లోపు ఎప్పుడైనా నమోదు చేసుకోవచ్చునని అయితే ఒక సంవత్స రం లోపల నమోదు చేస్తే ఉచితంగా నమోదు చేయబడుతుందని,ఒక సంవత్స రం దాటితే ప్రభుత్వం నిర్ధేశించిన రుసుము చెల్లించి మాత్రమే నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డూప్లికేట్ జననాలు నమోదు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. సంవత్స రం తరువాత జరిగే జననాలు. మరణాలు ఆర్డీఓ అనుమతితో మాత్రమే నమోదు చేయాలన్నారు. అనుమతి లేకుండా పంచాయితీ సెక్రటరీలు నమోదు చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ మరనియు ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన జననాలు,మరణాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి తప్పని సరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ, డా.శారదాబాయి,మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి లీలావతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరినెండెంట్ మల్లీశ్వరి, ట్రైబల్ వెల్‌ఫేర్ అధికారి, ఇంటర్ విద్యాశాఖఅధికారి, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ తదితరులు పాల్గొన్నారు..

## అర్డర్ ఇచ్చేంత వరకు ఇరువర్గాలు గొడవపడితే..కఠిన చర్యలు..!

- మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన
- రెవిన్యూ సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్



**బేతంచెర్ల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం పొలం విషయంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించేందుకు క్షేత్రపరిశీలన చేసిన కలెక్టర్ రాజకుమారి గణియా అర్డర్ ఇచ్చేంతవరకు ఇరువర్గాలు గొడవపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని ఎంబాయి. బైనపల్లి, శంకరాపురం, ముద్దవరం, సీతారామాపురం, బుగ్గానపల్లె గ్రామాల్లో ఉద్యానవన పంటలను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈసందర్బంగా ఉల్లి, టమోటా సాగుచేసిన రైతులతో పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగుబడి ఎలా వస్తుందని ఆరాతీయగా వెంకటరామిరెడ్డి అనే రైతు ఎకరాకు ఉల్లిపంట సాగుచేయడం కోసం రూ.70 వేలు ఖర్చు అవుతుందని ప్రస్తుతం రూ.500 నుండి రూ.600 క్వింటా ధర ఉందని దీంతో తీవ్ర నష్టానికి గురవుతన్నామని వాపోయారు. అలాగే టమోటా సాగుచేసే గౌస్‌మియా రైతుతో కలెక్టర్ మాట్లాడారు. అలాగే సీతారామాపురంలో అంజూరా సాగుచేసిన రైతుతో మాట్లాడి వాటిని ఎండబెట్టె షెడ్‌ను పరిశీలించారు. అనంతరం 22వ తేది పీజీఆర్ఎస్ విభాగానికి హాజరయి తమపొలంలో అడ్డంగా దారివేస్తున్నారని ఆత్మహత్యయత్నానికి యత్నించిన ఆర్ఎస్ రంగాపురం రైతు పొలాన్ని ఆర్డీఓ నరసింహులుతో కలిసి కలెక్టరు పరిశీలించారు. పొలం వివరాలను రెవిన్యూ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. 961బి1 సర్వేనంబర్‌లో బాధితుని పూర్వికులకు 1974లో అస్సైండ్ చేశారని అధికారులు వివరించారు. 961బి2 సర్వేనంబర్‌లో అసైండ్ ల్యాండ్‌ను బాధితుని అనుభవంలో ఉందని ఇది ప్రభుత్వ భూమి అని అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ బాధిత రైతు మధు శేఖర్‌ను తనకు జరిగిన అన్యాయాన్ని వివరించాలని కోరగా గత కొన్నిసంవత్స రాలుగా తమ పెద్దలు 961బి2లో భూమిని సాగుచేస్తున్నారని దౌర్జన్యంగా పంటపొలంలో దండు రసూల్ బి మరికొంత మంది రైతులు పంటను నాశనం చేసి రస్తా వేస్తున్నారని వివరించారు. దీనిపై రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆరాతీయగా గుగూల్ మా ్యప్‌లో రస్తా ఉందని వివరించగబోగా ఎఫ్ఎంబిలో రస్తా ఉందా లేదా చెప్పండని రెవిన్యూసిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఎంబి ప్రకారం రస్తా లేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తాను చాలకాలంగా ఇటువైపే వెళ్తున్నామని రసూల్‌బీతో పాటు మిగతా రైతులు వివరించేందుకు ప్రయత్నించగా రిజిష్టర్ పొలాల్లో దారి వివరాలు ఉంటాయని వాటన్నింటిని పరిశీలించి 15 రోజుల్లో అర్డర్ ఇస్తామని కలెక్టర్ ఇరువర్గాలకు హామి ఇచ్చారు. ఈలోగా ఎలాంటి గొడవలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామిని శ్రీమహాలక్ష్మీ అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ అవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇటీవల వర్షాలకు ఇరిగిపడిన కొండచరియల ఉదంతంపై ఉప కమిషనర్ రామాంజనేయులతో కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వామివారి జ్ఞాపికను ఈవో రామాంజనేయులు, ఆలయ సిబ్బంది కలెక్టర్‌కు అందజేయడం జరిగింది. అయా కార్యక్రమాల్లో జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు, మండల అధికారి శ్రీధర్, డిప్యూటి తహశీల్దార్ మారుతి, మండల సర్వేరు, ఎస్ఐ రమేష్‌బాబు, రెవినూ ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యానపంటలను పరిశీలించిన కలెక్టర్

- రైతులకు సూచనలందించిన కలెక్టర్

**నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల జిల్లా బేతంచెర్లమండలంలోని ఎంబాయి, సీతారామపురం గ్రామాలను సందర్శించి ఉద్యాన పంటల పరిస్థితిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉల్లివ్యాపారులు, రైతులతో ముఖాముఖి జరిపి పంటల దిగుబడి, ఆదాయం, లాభనష్టాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా లభించే నాటు రకాలకే పరిమితం కాకుండ అధికదిగుబడిని అందించే వినూత్న రకాలను సాగుచేయాలని, నాణ్యమైన విత్తనాలను వాడాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎరువుల వినియోగం పెరగడం వల్ల దిగుబడి మెరుగుపడి రైతులకుమంచి ఆదాయం వస్తుందని తెలియజేశారు. రైతులు ఉల్లిపంటకు ప్రస్తుతం క్వింటాలు ధర రూ.650 నుంచి రూ.700 మాత్రమే ఉన్నందున గిట్టుబాటు ధర లభించడం లేదని కలెక్టరుకు నివేదించారు. రైతు ప్రభాకరరెడ్డి మల్చింగ్ పద్దతిలో సాగుచేసిన దానిమ్మ పంటను కలెక్టర్ పరిశీలించారు. రసాయనాలు, చీడపీడల బెడద తగ్గుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అధిక ఆదాయం ఇచ్చే పంటలవైపు దృష్టి సారించాలని, ఉద్యాన శాఖ అధికారులు సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎంబాయి గ్రామంలో అరటి,మామిడి పంటలు అధికంగా సాగు అవుతున్నాయని రైతులు వివరించగా మామిడి పంట ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు ఫ్రూట్‌కేర్ యాక్టివిటీ క్రింద మామిడి, దానిమ్మలకు సదుపాయాలు కల్పించాలని కోరగా ఈ సంవత్స రం నుంచే అమలు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదే గ్రామంలో రైతు మహబుబ్‌బాష 40సెంట్ల భూమిలో ట్రెల్లిసింగ్ పద్దతిలో సాగుచేసిన టమోటా పంటను కలెక్టర్ పరిశీలించారు. గత సంవత్స రం నాలుగుకోతల ద్వారా దిగుబడి సాధించి అధిక లాభాలు పొందామని, ఈ ఏడాది కూడ మంచి దిగుబడి వచ్చిందని రైతు వివరించారు. అనంతరం సీతారామ పురం గ్రామంలో పాలెం యుగంధర్‌రెడ్డ వేసిన షేడ్ నెట్‌నర్సరీ ద్వారా చుట్టు పక్కల ప్రాంతాలకు నార్లు సరఫరా చేసి అధికలాభాలు పొందుతున్నట్లు రైతు వివరించగా, ప్రభుత్వం సబ్సిడీతో అందించిన ఈ సదుపాయాన్ని ఉపయోగించి మంచి ఆదాయం పొందుతున్నానని కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు తర్వాత ఉద్యాన, పూలసాగు రైతులతో కలెక్టర్ ముఖాముకి జరిపి వివరాలు తెలుసుకున్నారు. సీతారామ పురం గ్రామంలో సుమారు 900 ఎకరాల్లో పూలసాగుతో పాటు అరటి, బత్తాయి, చామంతి, ఉల్లి, టమోటా పంటలను సాగుచేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ ప్రాంతం ఉద్యాన పంటలకు అనుకూలమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతు భుపాల్‌రెడ్డి నాలుగు ఎకరాల్లో సాగుచేసిన అంజూరు పంటను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా సాగుచేస్తున్న డయానా రకంరూ.10లక్షల ఆదాయం పొందుతున్నానని రైతు వివరించారు ఈ రకం ఎండు అంజూరుకు అనుకూలమని, ఇందుకోసం ఏర్పాటుచేసిన డ్రై యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్యాక్ హౌస్‌ను



సందర్శించిన అనంతరం కలెక్టర్ రైతు రామేశ్వర్‌రెడ్డి వేసిన చామంతి పంటను పరిశీలించారు. సెంటెడ్ ఎల్లో, పేపర్ ఎల్లో, బుల్లెట్‌రకాలను సాగుచేస్తున్న రైతును అభినందిస్తూ పూలసాగుద్వారా లాభాల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు అవగాహన కార్యక్రమాలు అందించాలని ఉద్యానశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికదిగుబడి ఇచ్చ పంటల ఉత్పత్తిని ప్రోత్సహించి రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చాలని కలెక్టర్ సూచించారు.

# బాలాత్రిపుర సుందరిగా.. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

– కరుణా స్వరూపిణి బాలాత్రిపురసుందరి – ఆకర్షణగా నిలిచిన సాయిబాబా ట్రూప్ భజన కార్యక్రమం

– పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు

**గడివేముల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారంనాడు బాలత్రిపుర సుందరీదేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు దర్శనమిచ్చారు. అర్చకులు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో అశ్వయుజ శుద్ధ విదియ హస్త నక్షత్రంలో శ్రీ బాత్రిపుర సుందరీదేవి అష్టోత్తర శతనామావలి, అష్టోత్తరం పఠించారు. గణపతి హోమం, అనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కర్నూలు సాయిబాబా ట్రూప్ వారు చేసిన భజన కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది. ఆర్యవైశ్య సంఘం వారు సాయిబాబా భజన ట్రూప్ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ రెండోరోజు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిందని, మనసు, బుద్ధి, చిత్తం ఈ దేవి ఆధీనంలో ఉంటాయని, అభయహస్తముద్రతో ఉండే ఈ తల్లి అనుగ్రహం కోసం ఉపాసకులు బాలార్చన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, మండలాధ్యక్షుడు కరిమద్దెల శివయ్య, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు

**ప్యాపిలి సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు..



## అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సేవలు కొనసాగుతున్నాయి

– అంగన్‌వాడీ కేంద్రాలపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

– సీఐటీయూ మండల కార్యదర్శి బురుజుల రాముడు



**మద్దికెర, సెప్టెంబరు23, ప్రభాతవార్త;** మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు సకాలంలో ప్రభుత్వం కేటాయించిన మెనూ ప్రకారం భోజనం అందుతుందని, అన్ని రకాల సేవలు అందిస్తున్నారని సీఐటీయూ మండల కార్యదర్శి బురుజుల రాముడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొండమ్మబావి, సాయినగర్ వివిధ కేంద్రాల్లో ఆరోపణలు రావడం జరిగిందన్నారు. కొందరు గిట్టని వారు అసత్య ప్రచారాలు చేయడం మంచిది కాదన్నారు. క్షేత్రస్థాయిలో అన్ని కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. సకాలంలోనే అన్ని సేవలు కొనసాగిస్తున్నారన్నారు. బాధ్యతగా పనిచేసే వారికి చెడ్డపేరు తేవడం మంచిది కాదన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగితే ప్రశ్నించి, లిఖీత పూర్వకంగా అధికారులకు తెలియజేయాలన్నారు.

## రైతులు నానో యూరియాను వాడాలి

– తహసీల్దార్ రమాదేవి, ఏఓ జీరా గణేష్



**మంత్రాలయం, సెప్టెంబరు23, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల రైతులు నానో యూరియాను వాడడం అలవాటు చేసుకోవాలని తహసీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జీరా గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని చెట్నహళ్లి, సూగూరు గ్రామాల రైతులకు నానో యూరియా, యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామాలతోపాటు కల్లుదేవకుంట, మాలపల్లి, చిలకలడోణ, 52-బసాపురం గ్రామాల రైతుసేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. కావునా అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రాల్లో ఉన్న యూరియాను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెట్నహళ్లి సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ రామాంజినేయులు, మంచాల సొసైటీ డైరెక్టర్ చేపల నాగేష్, ఏఈఓ తిరుమల్‌రెడ్డి, వీహెచ్‌ఏ మాదన్న, వీఏఏ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం సాధించిన వ్యక్తికి సన్మానం



**క్రిష్ణగిరి, సెప్టెంబర్23, ప్రభాతవార్త :** టీచర్ నియామక ఉద్యోగాల్లో 79 మార్కులు సాధించి టి.జి.టి ఉద్యోగం సాధించిన అమకతాడు గ్రామానికి చెందిన కోయిలకొండ క్రిష్ణను గ్రామపెద్దలు, గ్రామస్తులు మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వీరభద్రుడు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన క్రిష్ణ రైతు కుటుంబంలో పుట్టిన పట్టుదలతో చదివి టీచర్ పోస్టును సాధించినందుకు కృతజలు తెలియజేశారు. విద్యార్థులకు మంచి చదువు చెప్పి మంచిపేరు తీసుకొని రావాలని తెలిపారు మీరు ఉన్నతమైన పదవులకు చేరుకోవాలని గ్రామస్తులుకోరారు. అనంతరం అతనుకు మిఠా యిలు తినిపించి దుశ్శావాలతో సన్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మధు, తిరుమల నాయుడు, ప్రసాదు, రంగడు, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

: ఆత్మకూరు ఇంచార్జ్ సహాయక సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఆత్మకూరు ఇంచార్జ్ సహాయక సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కురుకుంద, దుద్యాల పశువైద్య కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. 4నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులను కోరారు. దుద్యాలలో పందు పెంపకం యూనిట్‌ను పరిశీలించి సూచనలు చేశారు. కోళ్లకు ప్రతి బుధవారం కొక్కెర తెగులు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. 75శాతం సబ్సిడితో అందిస్తున్న గడ్డి జొన్నలను వినియోగంచుకుని పశుగ్రాస పెంపకం చేపట్టాలన్నారు. రూ.150కే అందిస్తున్న 90శాతం పెయ్యదూడలు మాత్రమే పొందేందుకు రైతులు ఎస్ఎస్ఎస్ ఎద సూదులు వినియోగించుకోవాలన్నారు. మినీ గోకులాలు, గడ్డి జొన్నలు, అన్ని రకాల వ్యాధి నివారణ టీకాలు వినియోగించుకుని పాల ఉత్పత్తి పెంచాలని కోరారు. దుద్యాల, కురుకుంద పశు వైద్య అధికారులు ఆశోక్, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

## టైమ్ స్లాట్ పద్ధతితో సజావుగా యూరియా పంపిణి

–ఏవో పవన్‌కుమార్



**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఏ కోడూరు గ్రామంలో యూరియా పంపిణిని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ పర్యవేక్షిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సంతజూటూరు, బోధనం, పెద్దదేవులాపురం, పార్నపల్లె, కడమలకాల్వ గ్రామాలకు 120 టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. టైమ్ స్లాట్ పద్ధతిలో రైతులకు టోకెన్‌లు జారీచేసి వారికి కేటాయించిన సమయయంలో యూరియా పంపిణి చేస్తామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు టైంస్లాట్ పద్ధతిలో మండలంలో సజావుగా యూరియా పంపిణి జరుగుతుందన్నారు. అయా రైతుసేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, మహిళా పోలీస్ తహిర, పోలీస్ సిబ్బంది వలి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిరక్ష్యరాసులకు చదువునేర్పించేందుకు స్వచ్ఛదంగా ముందుకు రావాలి

– ఏడీ



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను అక్షరాంధ్రగా మార్చేందుకు చదువురాని వారికి చదువు నేర్పించేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని వయోజన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి, పర్యవేక్షకులు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పాములపాడు వెలుగు కార్యాలయం నందు చదువు నేర్పిందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వాలంటీర్లకు పలు సూచనలు చేశారు. ఒక వాలంటరీ పదిమందికి చదువు నేర్పించాలని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు పుస్తకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపిఎం ఉమా మహేశ్వరమ్మ, వెలుగు సీసీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దేవాలయాల దగ్గర భక్తుల సందడి



**కోడుమూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ఆయా అమ్మవార్ల దేవాలయల దగ్గర జరుగుతున్న దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు భక్తుల తాకిడితో ఆలయాలు సందడి సందడిగా కనిపిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలకు పట్టణంలోని మహిళలు భారీగా వచ్చి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గావిస్తున్నారు. స్థానిక శ్రీ కాలమ్మ దేవాలయంలో రెండవ రోజున శ్రీ గాయిత్రి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇక్కడ జరిగిన పూజా కార్యక్రమాలను వెంకటస్వామి ఆచారి ఆధ్వర్యంలో సాగాయి. ఆలయ కమిటి సభ్యులు వెంకట స్వామిఆచారి, వీరశేఖం ఆచారి, తిమ్మయ్యఆచారి, వీరేష్ ఆచారి, గంగాచారి, రామక్రిష్ణలు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శ్రీవల్లెలాంబ దేవ సన్నిధిలోను, శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరీ, శ్రీ భ్రమరాంభ దేవాలయం, శ్రీతుల్జాభవాని, శ్రీ రాములమ్మ ఆలయాలల్లో విశేషంగా పూజా కార్యక్రమాలు అంబరానంటుతున్నాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు అందించే అన్నదాన వితరణకు భారీగా భక్తులు తరలొస్తున్నారు.

## క్రీడలో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి సహకరం అందిస్తాం

: ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా




**ఆత్మకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** క్రీడల్లో ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారుని గుర్తించి శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో అన్ని విదాలుగా అండగా ఉంటామని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అన్నారు. మంగళవారం పట్టణంలోని కేవికే స్టేడియంలో ఇటివలే నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలో ఆత్మకూరుకి చెందిన విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో స్టేడియంలో అన్ని రకాల క్రీడలకు శిక్షణలు ఇస్తున్నామని, పట్టణ పరిసరా ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్రను అభినందించారు. తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా పాల్గొన్నారు.

## ఎవరు పాలించిన ఏముంది..? అంతేగా.. అంతేగా..



**నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిది :** నవనందు కోటను ఎవరు పాలించిన అబివృద్ధి మాత్రమే కనుచూపు మేరలో కనిపించడము లేదు. మున్సు పాల్టికి ప్రజలు పన్నులు కట్టము తప్ప ప్రయోజనములేదు ఎవరు వచ్చినకూడా ఏదో సినిమాలో మాదిరిగి అంతేగా అంతేగా అనే సామెతగా మారింది. చిన్న పాటి వర్షాకే నంద్యాల నడిబోడ్డున చెరువును తలపస్తుంది. నంద్యాల పట్టణంలోని అగ్నిపామాపక కేంద్రము వద్ద మంగలవారము సాయంత్రము కురిసిన చిన్న పాటి వర్షకు చెరువును తలపిస్తుంది గత మూడు రోజుల క్రితము చాలమ కాలువ ఉగ్రతముగా ప్రవహించడము అ కాలనీ వాసులు అవస్థలు వర్ణ ణాతీతము. అ చామ కాలువ చాలవ వరకు అక్రమణము గురి కావడముతో ప్రజలు అవస్థకు గురి కాక తప్ప లేదు. దీనిని వెడల్పు చేయలని ఎన్ని సార్లు ప్రతి పాదించిన అవి కేవలము ప్రతిపాదనలకే పరిమితము అయ్యాయి అందుకే ఎవరు వచ్చిన అంతేగా అంతేగా నే మాదిరిగా మారిందని చెప్పక తప్పదు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు కదిలి రండి



**కోడుమూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు కదిలి రండని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మహానంది పిలుపునిచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తలపెట్టిన యాత్రల్లో భాగంగా ఈ నెల 26వ తేదిన కర్నూలులో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోజున అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టర్ కార్యాలయం మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తూ యాత్రను కొనసాగిస్తామన్నారు. ఈ యాత్ర కుప్పం నుంచి ప్రారంభమైందని అక్కడి నుంచి ఇచ్ఛాపురం వరకు కొనసాగిస్తున్నామన్నారు. నిర్విరామంగా సాగుతున్న ఈ యత్రలో రాష్ట్ర నాయకులు కుల్లిబిల్లి అశోక్ కుమార్, ఆర్‌పిఐ పార్టీ అధ్యక్షులు చెన్నకేశవులు, అన్నవరపు కిశోర్ పాల్గొంటున్నారన్నారు. ఊరురా సాగించే ఈ యాత్ర ద్వారా మాలల ఐక్యతను చాటడమే గాక మాలల సంరక్షణను కాపాడుకోవడమే ప్రధాన జెండాగా చేసుకున్నామన్నారు. ఈ యాత్రలో క్రిమిలేయర్ రద్దు, ప్రైవేట్ రంగాలల్లో రిజర్వేషన్ అమలు చేయాలని, పెరిగిన ఎస్సీ జనాభకు అనుగుణంగా 20 రిజర్వేషన్ పెంచాలని డిమాండు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాల హక్కుల సాధనకై సాగుతున్న ఈ యాత్రలో మాలలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మాల మునుస్వామి, యువజన సంఘం నాయకులు భరత్ పాల్గొన్నారు.

## వినియోగదారుల శ్రేణి అభిలాష నెరవేర్చేందుకే

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వినియోగదారుల శ్రేణి అభిలాష నెరవేర్చేందుకే ఉన్నతప్రమాణాల సమ్మిళిత ద్రవం, రాయల్ స్టాగ్ బారెల్ విడుదల చేసినట్లు రాయల్‌స్టాగ్ ప్రిమియర్ విస్కీ అని చీఫ్ మార్కెంటింగ్ అధికారి కార్తీక్ మోహింద్ర పేర్కొన్నారు. ప్రీమియర్ నాణ్యత ప్రమాణికత ప్రగతిశీలకమైన మూడు సరికొత్త ఉన్నత ప్రమాణాల సమ్మిళిత ద్రవమే రాయల్ స్టాగ్ ప్రీమియర్ విస్కీ అని చెప్పారు. నూతనంగా విడుదలపై ఆయన మాట్లాడుతూ ఇదోక సహసవంతమైన వ్యక్తీకరణని అభివర్ణించారు. ట్రిపుల్ సెలెక్ట్ ప్రామిస్ తన ప్రధాన అంశం. ఈ విడుదల అనేది సాటిలేని బ్లెండ్ నుండి వినూత్నమైన కొత్త ప్రీమియం డిజైన్ వరకు ప్రతి స్టెప్‌లో నైపుణ్యత విభిన్నతను పునరుద్ఘాటిసో_ందన్నారు. నైపుణ్యవంతమైన నిర్ణయాలు తీసుకొని ప్రత్యేకత కోసం యత్నించేవారికి ఇదోక నివాళి అన్నారు. ఈసెలెక్ట్ ప్రీమియర్ విస్కీ విడుదల కంపెనీ యొక్క ప్రమాణంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విస్కీ వినియోగదారుల శ్రేణి యొక్క అభిలాషన నెరవేరుస్తుందన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆలయ ఉద్యోగులు



**మహానంది, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న అనాధ వృద్ధ మహిలను మానవత్వంతో ఆదుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రంలో గత కొన్నేళ్లుగా ఒక వృద్ధ మహిళ సు_పద మండపాలలో ఉంటుంది. గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సూపరింటెండెంట్ పసువుల సుబ్బారెడ్డి చికిత_కోసం మానవత్వంతో 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మనోజ్, లక్ష్మయ్య, ఏఈ శ్రీనివాసులు, ఆకాంబినేషన్ ఇంచార్జీ ఈశ్వర్, ఏజెన్సీ సిబ్బంది ఉన్నారు.

## గోపవరంలో ఛోరీ

– పరిశీలించిన ఐపిఎస్ అధారిని జావలి



**మహానంది, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా మహానంది మండలం గోపవరం గ్రామంలో ఛోరీ జరిగింది. గ్రామానికి చెందిన లక్ష్మిదేవి అనే దోన్‌లో ఉంటున్న కుమారుని వద్దకు శనివారం వెళ్లింది. తిరిగి మంగళవారం వచ్చేసరికి ఇంట్లోని బీరువాను గుర్తుతెలియని వ్యక్తులు బీగాలు పెకలించి అందులో రెండు తులాల బంగారు చైన్, జత కమ్మలను తీసుకెళ్లినట్లు తెలిసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. సమాచారం మేరకు నంద్యాల ఐపిఎస్ అధికారిని జావలి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## బంగారు కుటుంబాలు,మార్గదర్శకాలపై శిక్షణా తరగతులు



**రుద్రవరం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన రుద్రవరం మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పి ఫోర్ బంగారు కుటుంబాలు, మార్గదర్శకాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంఓటిగా శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు ఎ.అరవిందనాయక్, జి.శివకృష్ణ, సుజాతలు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు సచివాలయసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఎంపిడిఓ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్‌బాబు, పాల్గొన్నారు.

## అహోబిలం క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దేశంలోని ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలం శ్రీప్రహ్లాద వరదస్వామి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా కన్నులపండువగా ఆలయ వేదపండితులు ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో అర్చకులు అభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. ఈఉత్సవంలో ఆలయ మణియార్ సౌమ్య నారాయణ్, అహోబిల దేవస్థానం అధికారులు, అహోబిలం మఠం అధికారులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్ని అమ్మవార్లను దర్శించుకున్నారు.

## మార్గదర్శకులకు, బంగారు కుటుంబాలకు సచివాలయ ఉద్యోగులు వారధిగా పనిచేయాలి



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మార్గదర్శకులకు, బంగారు కుటుంబాలకు మధ్య సచివాలయ ఉద్యోగులు వారధిగా పనిచేయాలని డిఎల్‌డిఓ అన్వరా బేగం, ఎంపీడిఓ చంద్రశేఖర్‌లు అన్నారు. మంగళవారం ఎంపీడిఓ కార్యాలయం నందు భానుముక్కల, భానకచర్ల, సెలిమిల్ల, ఇస్కాల, జూటూరు, తుమ్మలూరు గ్రామాల సచివాలయ ఉద్యోగులకు పి-4 కార్యక్రమం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల మధ్య వారి అభివృద్ధి కొరకు ఎలా పనిచేయాలన్నదానిపై శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఓ తేజశ్వని, పశువైద్యాధికారి భాస్కర్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఆళ్లగడ్డమండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో స్పెషల్ క్లాసులు నిర్వహిస్తు విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈవో శోభా వివేకావతికి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం సమరి ్పంచారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ ఎంఈవోకు వివరిస్తు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మానసిక ఒత్తిడిని దృష్టిలో వుంచుకొని విద్యార్థులకు ఈనెల 22 నుంచి అక్టోబరు 2 వరకు దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని, అయితే ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్న విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారని సెలవుదినాల్లో సె ్పషల్ క్లాసుల పేరుతో క్లాసులు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అజయ్, సహాయ కార్యదర్శి విఘ్నేష్ కమిటీ సభ్యులు సాయి, ఠాగూర్ పాల్గొన్నారు.

## జిల్లాకు దామోదరం సంజీవయ్యగా నామకరణం చేయాలి



**కోడుమూరు, సెప్టెబర్ 23, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాకు తొలి దళిత దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యగా నామకరణం చేయాలని మంగళవారం కోడుమూరులో పలు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల ప్రతి నిధులు సంతకాల సేకరణ చేపట్టారు. జరిగిన సమావేశానికి హజరైన రాజకీయ పక్షాలన్నీ జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. దామోదరం సంజీవయ్య హయంలో కర్నూలు జిల్లాకు చేసిన అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. దళిత జాతి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహానేత చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆ నేత గుర్తింపుకు పాలక ప్రభుత్వాలు గుర్తించి కర్నూలు జిల్లాకు దామోదరం పేరు ప్రస్తావన తీసుకురావాలని వారంతా ఆశించారు. ఆ దిశగా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలన్నీ పాలక ప్రభుత్వ దృష్టికి తీసుకుపోదామన్నారు. ఆయా రాజకీయ పార్టీలు, కులసంఘాల నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, దామోదరం రాధాక్రిష్ణ, వైసీపీ నాయకులు లాయర్ ప్రభాకర్, వామపక్షాల నాయకులు రాజు, మాల మహానాడు నాయకులు మునిస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, దయాకర్, జయ్యన్న, వాల్మీకి సంఘం నాయకులు బలరామ్, మాల మద్దిలేటి, కొప్పుల భీముడు, రామాంజినేయులు, మాల వీరాస్వామిలు, ఏకాంబరం, పాల్గొన్నారు.

## గర్బిణీ స్త్రీలు ప్రతినెల తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**ఆత్మకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** గర్బిణీ స్త్రీలు ప్రతినెల తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి బేతం హర్ష అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి ప్రాథామిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగలూటి చెంచు గూడెం నందు సంచార చికిత్స సేవల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యుల సూచన మేరకు ఐరన్‌మాత్రలు, ఆకు కూరలు, గుడ్లు, పాలు, చేపలు, మాంసం తీసుకోవాలన్నారు. ప్రతి రోజు రెండు గంటలు పగటి పూట విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గూడెంలోని గర్భవతులను పరీక్షించి తగిన ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుప త్రుల యందు ప్రసవం జరగాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పి దీపిక, ఆరోగ్య కార్యకర్తలు బాస్కర్, బేబి, జ్యోతి, ఆశా కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.

## బాపురంలో రోడ్లకు మరమ్మతు పనులు



**హాలహర్వి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్ల బురదమయంగా మారడంతో మంగళవారం బాపురం సర్పంచ్ భాగ్యలక్ష్మి గ్రావెల్‌తో రోడ్లకు మరమ్మతులు చేయించారు. జనతా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాలువలకు మరమ్మతులు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ వరలక్ష్మి బాపురంలో పర్యటించి రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పంచాయతీ నిధులతో రోడ్లకు గ్రావెల్‌తో మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలకు నిధులు మంజూరైన వెంటనే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




**రుద్రవరం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు దసరా నవరాత్రి ఉత్సవాల్లో రెండవ రోజు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రెండవ రోజున అమ్మవారు భక్తులకు గాయత్రీదేవి అలంకారంలో ధర్శనమిచ్చి కనువిందు చేశారు. ఉదయం ప్రధానఅర్చకులు రాచమడుగు కౌశివిశ్వనాథశర్మ, శేషఫణిశర్మ, వారణాసిగోపిశర్మల ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరీదేవికి మూలమంత్ర జపం, లలితా సహస్రనామం కుంకుమార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, నవగ్రహజపాలు నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేధ్యాలను సమర్పించి మంగళహారతీ ఇచ్చారు. కార్యక్రమాలను పూరిగోవిందరాజులు, ఈపూరివిజయలక్షి కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం ప్రెసిడెంట్ చోలవేటి సూర్యనారాయణ, కోశాధికరి పెరుమాళ్ల నరసింహయ్య, కార్యదర్శి పాలూరుసుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, యువజనసంఘంసభ్యులు, రుద్రవరం పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**- శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు...**

**వెల్దుర్తి, సెప్టెంబర్23,ప్రభాతవార్త :**
వెల్దుర్తి పట్ ్టణంలోని పశులోని దేవాలయంలో ఉన్న రాజరాజేశ్వరి సన్నిధిలో దసరా శరన్నవరాత్రులు భక్తిశ్రద ్ధలతో వేదపండితుల మంత్రాల నడుమ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్ మంగళవారం కుటుంబసమేతంగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించారు. అదేవిధంగా స్థానిక అమ్మవారిశాలలో శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు, ఆర్యవైశ్య సంఘం, కార్యవర్గసభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. ప్రారంభ మయ్యాయి. అర్చకులు వై. విశ్వనాథశర్మ అర్చకత ్వమున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూలతో అలంకరించారు. అమ్మవారికి మాడిశెట్టి లక్ష్మీదేవమ్మ కుమారుడు మాడిశెట్టి రాఘవేంద్ర, ఏ. తిరుపాలయ్య, కుమారులు, కటకం చంద్రమోహన్, కొత్తూరు పాండురంగయ్య, కొత్తూరు క్రిష్ణమూర్తి, పురుషోత్తం క్రిష్ణగిరి వాసులు అర్చనసేవాభక్తులుగా ఉన్నారు. సముద్రాల రవీంద్ర, కుమారులు, కళ్లమడి సుబ్రహ్మణ్యం, కుమారులు సుగుణాకర్(రాజు), డాక్టర్. సునీల్‌కుమార్ విందు దాతలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్), ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయిప్రసాద్, ఏ. కిరణ్, ఏ. కళ్యాణ్, వేములశేషు, ఓ. శ్రీధర్, సంపత్, సి. కార్తీక్, కొత్రాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**- గాయత్రిమాతగా దర్శనమిచ్చిన అమ్మవారు..**
కర్నూలు రోడ్డులో జాతీయరహదారి ప్రక్కన వెల్దుర్తి గ్రామ సమీపంలో ఉన్న భువనగాయత్రీమాత ఆలయంలో శరన్నవరాత్రులు ఆలయ నిర్వాహకులు, శక్తిపీఠం పీఠాధిపతులు బాలక్రిష్ణస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భువన గాయత్రీ మాత ఫౌండేషన్ కమిటీ నిర్వాహకులు డాక్టర్. రఘునాథ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు స్వయంప్రభ, శీమతి లక్ష్మీనరోజ, హరిసింహానాయుడు, ఐరన్ షావు రాముఆచారి, రమణాచలం, హరినాథ్, జగదీష్, రామా



## రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి

**: నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలి**

**కర్నూలు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:**



కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల పైన శ్వేత పత్రం విడుదల చేయడంతో పాటు వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు మంగళవారం నాడు స్థానిక సీఆర్ భవన్ లో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిషన్న తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో 2లక్షల 30 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వాటిని భర్తీ చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో నిరుద్యోగులు అత్యధిక సీట్లలో కూటమి నాయకులను గెలిపిస్తే అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తా ఉన్న నిరుద్యోగుల గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు, అసెంబ్లీ సమావేశాలు కేవలం అధికార పార్టీ నాయకులను పొగుడుకోవడానికి లేదంటే గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపటమే తప్ప నిరుద్యోగులకు ఏం చేస్తున్నాం అని దానిపైన స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిరుద్యోగులు కన్నెర్ర చేయకముందే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్, రసూల్, రామ్ నాయక్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

## పి4 కార్యక్రమ్మాన్ని చాలెంజ్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు, అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**




కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి ఆధ్వర్యంలో పి4 కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రెస్టీజియస్ తీసుకున్న ప్రోగ్రాం స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పి4 అనేటువంటి కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని, ఇది నియోజకవర్గం లెవెల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే చైర్మన్గా వ్యవహరిస్తారని స్పెషల్ ఆఫీసర్ గా డిప్యూటీ సీఈఓ ఉంటారనీ. ఇందులో భాగంగా మండలాలో దీనిపైన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, పి4 అంటే అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్ట్నర్షిప్ అంటే ప్రభుత్వం ప్రైవేటు మరియు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టినటువంటి కార్యక్రమం ఇందులో ఏమిటి అంటే గ్రామంలో ఉండేటువంటి 20 పేద ప్రజలను సచివాలయ సిబ్బంది సర్వే ద్వారా గుర్తించామనీ వాళ్ళను బంగారు కుటుంబాలుగా పిలుస్తాం. తర్వాత అదే గ్రామంలో ఏపీఎల్ అంటే బిపిఎల్ కంటే పైన ఉన్నటువంటి పేదరిక ఇంకా రేఖ కంటే పైన ఉన్నటువంటి 10 కుటుంబాలను వ్యక్తులను సర్వే ద్వారా గుర్తించడం జరిగింది. వారిని మార్గదర్శకులుగా భావిస్తాము. ఈ మార్గదర్శకులు చేత ఆ బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమమే పి4 కార్యక్రమం ఇందులో వీళ్ళను దత్తత తీసుకున్న తర్వాత వాళ్లకు ఫైనాన్షియల్ కానీ, నాన్ ఫైనాన్షియల్ కానీ ఏదో ఒక రూపంలో వాళ్లకు గైడెన్స్ కానీ, పిల్లలకు విద్యకు సంబంధించి కానీ, ఉద్యోగానికి సంబంధించి కానీ, హెల్త్ పరంగా ఏది అవసరమైన ఆ దత్తత తీసుకున్నటువంటి కుటుంబానికి మార్గదర్శి సహకారం అందిస్తారు. అలా చేయడం వల్ల వాళ్ళ పేదరికం నుంచి బయటపడి 0 పావర్టి ఉంటుందనేది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశము. అందులో భాగంగా ప్రజలను, ప్రజాప్రతినిధులను అందరూ పాల్గొనవలసిందిగా కోరడమైనదని కల్లూరు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవులలో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి మరియు విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ వారి ఆదేశానుసారం దసరా సెలవులలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు (స్టేట్ / సీ.బీ.ఎస్.ఈ /సి.ఐ.ఎస్.సి.ఈ / ఐ.బి గల పాఠశాలలు) స్టూడెంట్స్ కు ప్రైవేట్ క్లాసెస్, స్కూల్స్ రన్ చేయడం మరియు టీచర్స్ కు ఓరియంటేషన్ క్లాసెస్ (ట్రైనింగ్ క్లాసెస్) నిర్వహించరాదనీ, అలా ఏ పాఠశాల ఐనా నిర్వహించినచో వారి పాఠశాలల రికగ్నైజేషన్ (గుర్తింపును) ను తక్షణమే రద్దు చేయగలమని తెలియచేయడమైనది. ముఖ్యంగా ఎడిఫై, రిడ్జ్, నారాయణ, ఇండస్, మాంటీశ్వరి, చైతన్య, భాష్యం, రవీంద్ర మొదలగు పాఠశాలలు దసరా సెలవుల్లో నిర్వహించిన, నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చిన కూడా అధికారుల ఆదేశానుసారం కఠినమైన చర్యలు తీసుకొనబడునని కల్లూరు ఎంఈఓలు ఎం. శ్రీనివాసులు జి. వనజాకుమారి, ఎంఈఓ 1 2 ఒక ప్రకటనలో తెలియచేశారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలు, ఎంపికలు. క్రీడలకు పుట్టినిల్లు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:**
రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలుతో పాటు ఎంపికలు నిర్వహించి వారిని వచ్చే నెల 05న రాష్ట్ర స్థాయి టీంగా పంపించడం జరుగుతుందని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పి ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాఘవేంద్ర ఆచారి తెలిపారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో ఆటాహాసంగా ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69 వ రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుట్బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి 520 మంది బాల ,బాలికలు పాల్గొన్నారు. బాలురు కు ఎమ్మిగనూరు లో,అమ్మాయిలకు నందవరం జెడ్పీ హైస్కూల్ లో పోటీలు జరుపుతారు. సెప్టెంబర్ 23 నుండి 25 వరకు జరిగే పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఎంపిక అయిన వారు ఈ నెల 30 వ తేదీ లోపు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అక్టోబర్ 5 వ తేదీన జమ్ము కాశ్మీర్ లో జరిగే జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీల్లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్, రాఘవేంద్ర ఆచారి ,వాల్మీకి రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలు జరగడం గర్వకారణం. ఎమ్మిగనూరులో క్రీడల పట్ల ఎంతో మంది ఆసక్తి చూపిస్తున్నారు. కార్యక్రమంలో బీవీ యూత్ ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి కామర్తి మహేష్, ట్రెజరర్ షేక్ అబ్దుల్లా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి దామ నరసింహులు తో పాటు ఫుట్బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు, పిఈటి ఉపాధ్యాయులు వి నరసింహ రాజు, బి శ్రీనివాసులు, అనీఫ్, సిజీ ఈరన్న, శ్రీరాములు, లతీఫ్, వెంకటేష్, జిల్లాల కోచ్ లు, పీఈటి ఉపాధ్యాయులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవాలి




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని మీకుటుంబాలకు వివరించాలని క్లస్టర్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్ శిటిలో వికసిత్ భారత్‌సేవా పర్వ్-2025 వర్క్‌షాపును తెలుగుశాఖ అధ్యాపకురాలు డా.ఎం ఫమిదా బేగం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రిజిస్ట్రార్ సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం ఎన్నోప్రతిష్ఠాత్మకమైన మంచి పథకాలు ప్రవేశపెడుతుందని వీటిని గురించి చాల మంది గ్రామీణ ప్రాంత ప్రజలకు చదువురాని వారికి పథకాల గురించి విద్యార్థులు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మేకిన్ ఇండియా మనదేశ వస్తువులు మనం కొనడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డీన్ వాహిజ్, డా.ఎల్లా కృష్ణ, డా.నాగ్ అరున్, డా.డి.మల్లయ్య, డా.రాజశేఖర్, డా.సవిత తదితరులు పాల్గొన్నారు.

## పేదరికంలలకుండా చేయడమే ఫి-4 లక్ష్యం

**-ఇన్‌చార్జ్‌ఎంపిడి నాగేంద్రకుమార్**



**పగిద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** సమాజంలో పేదరికంలేకుండా చేయడంమే ఫి-4లక్ష్యమని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్, డిప్యూటీ ఎంపిడిఓ రహీం అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సచివాలయ సిబ్బందికి ఫి-4పై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు రమణ,రామాంజనేయులు, సత్యమ్మ, అశోక్, అరవిందులు ఉద్యోగసులకు, మార్గదర్శిలకు గ్రామసచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఒక్కొక్కమార్గదర్శి మూగ్గురి కుటుంబాలను దత్తతతీసుకుని వారికి అర్థికంగా సహకరించక పోయినా ప్రభుత్వ పథకాలుగురించి వారు అర్థికంగా ఎదుగుదలకు సహకరించినట్లేతై ఫి-4లక్ష్యం నెరవేరినట్లేఅన్నారుఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామసచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగాయత్రీదేవిగా.. శ్రీసుంకులాపరమేశ్వరీదేవి

**నందికొట్కూరు,సెప్టెబరు 23,ప్రభాతవార్త:**



దసరా నవరాత్రోత్స వాలలో భాగంగా శ్రీసుంకులాపరమేశ్వరీదేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు, మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, సాయంత్రం కుంకుమార్చనలు,ప్రవచనాలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్లు మార్పు

**నందికొట్కూరు,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** నియోజకవవర్గంలోని నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్‌గా మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, జూపాడుబంగ్లా మండల టిడిపి కన్వీనర్‌గా గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో కన్వీనర్లుగా ఎన్నిక అయ్యామని పార్టీ అధిష్టానం మామీద నమ్మకంతో ఇచ్చిన భాధ్యతను పార్టీ బలోపితానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక అయిన పార్టీ కన్వీనర్లు తెలిపారు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్‌పి సునీల్‌షెరాన్**

**నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి**




సైబర్‌నేరగాళ్లు పోలీసులమని, సిబిఐ అధికారులమని, మీరు కేసుల్లో ఇరుక్కున్నారని రకరకాల కారణాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తారని ఇలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సునీల్‌షెరాన్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పోలీసులు ఎప్పుడు వీడియో, ఆడియో కాల్స్ చేయరని స్పష్టం చేశారు. అరెస్టు సమాచారం వీడియో కాల్ ద్వారా తెలియజేయడం పోలీసులకు సంబంధించిన అంశం కాదన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే అప్రమత్తతోనే కీలకమని సూచించారు. లోన్‌యాప్ మోసాలు, కొంచెలం అప్పు ఇచ్చి అధికంగా వసూలు, ఉద్యోగాల పేరుతో మోసం, తదితర రకాలుగా డబ్బులు దోచుకుంటున్నారన్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా వస్తువులు పంపకుండ మోసం చేస్తున్నారన్నారు. ట్రేడింగ్ కంపెనీల పేరుతో పెట్టుబడి మోసాలు చేస్తున్నారన్నారు. ఫేక్ కామర్స్, నకిలీ కొనుగోలు, అమ్మకాలు చేస్తూ క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు దండుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా నమ్మించి అత్యవసరాల సాకుతో డబ్బులు లాగుతున్నారన్నారు. నకిలీప్రొఫైళ్లతో బంధువులు, స్నేహితుల పేరుతో డబ్బులు అడుగుతారనేది గుర్తించాలన్నారు. ఓటిపి, కైవైసి ద్వారా ఖాతాల్లోని నగదును వన్‌టైమ్ పాస్‌వర్డ్ తీసుకుని ఖాళీ చేస్తున్నారన్నారు. ఎవరైనా భయపెట్టినా, ఇబ్బదిపెట్టినా 100కు సమాచారం అందించాలన్నారు. ఎలాంటి సైబర్ నేరం జరిగినా 1930కి కాల్ చేయాలన్నారు. సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గంటలోపే అప్రమత్తతే కీలకమని, అది గోల్డెన్ అవర్ అని జిల్లా ఎస్‌పి ప్రజలకు తెలియజేశారు.

## వజ్రాల వేటకు వచ్చి సమయం వృదా చేసుకోవద్దు

**- వజ్రాల అన్వేషకులకు హోటళ్ళలో నివాసం ఇవ్వద్దు : ఎస్పై మల్లికార్జున**

**తుగ్గలి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి, తుగ్గలి, మదనంతపురం గ్రామాలలో దూరప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడ వజ్రాలు లభ్యమవుతాయనివదంతులను నమ్మి వచ్చి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జొన్నగిరి ఎస్పై మల్లికార్జున తెలిపారు. హోటళ్ళలో వజ్రాల వేట కోసం వచ్చే వారికి హోటళ్ళలో నివాసం కల్పించ వద్దని యజమానులకు, వజ్రాల అన్వేషణకు వచ్చిన వారిని పిలిపించి ఎస్పై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సంధర్భంగా ఎస్పై మాట్లాడుతు తుగ్గలి మండలంలో వివిధ గ్రామాలలో వజ్రాలు దొరుకుతాయని పుకార్లను నమ్మవద్దని ఈ ప్రాంతంలో తమ పొలాలలో సాగు చేసుకునే వారికి ఎప్పుడో ఒకసారి అరకొర దొరికినట్లు తెలిసిందని, కాని దూర ప్రాంతాల కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర నుండి వారు ఇక్కడికి వచ్చి నెలల తరబడి హోటళ్ళలో మకాం వేసి వజ్రాల అన్వేషణ చేస్తు కాలం వృదా చేసుకుంటున్నారని అలాంటి వారిని వెంటనే ఖాళీ చేయించి పంపాలని లేని పక్షంలో మీపై చర్యలు తీసుకుంటామన్నారు యజమానులను హెచ్చరించారు. అలాగే హోటళ్ళలో సిసి కెమరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని, జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోల ఎవరైన అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే ఏ మాత్రం ఉపేక్షించే ప్రసక్తేలేదని ఎస్పై హెచ్చరించారు.

## గిరిజన తాండాలలో తిష్ట వేసిన పారిశుధ్యం

**తుగ్గలి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**



తుగ్గలి మండలంలోని మీటే తాండ, బాటతాండాలో మురుకు నీరు రోడ్డుపైకి, వీధులలో చెత్తచెదారం తిష్ట వేయడంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. అలాగే డ్రైనేజీలలలో మురికి నీరు నిండి రోడ్లపై ప్రవహిస్తుండడంతో రోడ్డలన్ని గుంతలు గుంతలుగా మారి నడిచేందుకు వీలు కానంతగా మురికినీరు రహదారిపై నిలిచి పోతున్నాయి. దీంతో ఎంతో మంది మురికి నరు మధ్య తిరుగుతుండడంతో రోగాల పాలవుతున్నారు,. గిరిజన తాండాలలో పారిశుధ్యాన్ని అధికారులు గాలికి వదిలేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. చివరికి కనసం బ్లీచింగ్ పౌడర్ కూడ వేయలేని స్థితిలో అధికారులు ఉన్నారని తాండా ప్రజలు తెలిపారు. ఇంకా రోగాల బారిన ప్రజలు పడక ముందే తగు చర్యలు తీసుకొని వెంటనే పారిశుధ్యపై తగు చర్యలు తీసుకోవాలని తాండాల ప్రజలు కోరారు.

## సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

**- ఎంఈఓలు శోభారాణి, రామాంజనేయులు**

**కౌతాళం, సెప్టెంబరు23, ప్రభాతవార్త;** విజయదశమి సెలవులు ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఉన్నాయని, సెలవు దినాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక తరగతులని నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈఓలు శోభారాణి, రామాంజనేయులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ అలాగే ఉపాధ్యాయులకు కూడా ఎలాంటి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించరాదన్నారు. ఎవరైనా నిర్వహించినట్లు తమదృష్టికి వస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్టోబర్ 3వ తేదీన తిరిగి పాఠశాలలు పున: ప్రారంభమవుతాయన్నారు.

## ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై గ్రామంలో అవగాహన

**హోళగుంద, సెప్టెంబర్ 23ప్రభాతవార్త :**
ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై గ్రామంలోనీ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మేజర్ గ్రామపంచాయతీలోని తడి చెత్త పొడి చెత్త సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయ సేకరణ చేపడుతుందని వారు తెలిపారు ప్రతి నెల రెండుసార్లు ప్రజలకు ప్రభుత్వం నుండి ఐవిఆర్ఎస్ కాల్స్ వస్తాయని ప్రజలు ఐవిఆర్ఎస్ కాల్స్ కి స్పందించి తడి చెత్త పొడి చెత్త సేకరణ పై తమ అభిప్రాయాలను తెలపాలని అన్నారు. ప్రజలు ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు చెత్త సేకరణ జరుగుతుందా లేదా అనే ప్రశ్నల పై మేజర్ గ్రామపంచాయతీలోని 5,6 వార్డులలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు అనంతరం గ్రామంలోని ఇన్ని రోజులుగా కూర్చున్న వర్షాలకు దోమల నివారణ కోసం గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని మేజర్ పంచాయతీలోని తదితర కాలనీలలో దోమల బెడద నివారణకు ఫాగింగ్ చేపట్టారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,పాల్గొన్నారు

## అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ వాసవీమాత

**- అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఆర్యవైశ్యులు, భక్తులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు23, ప్రభాతవార్త;** ఆదోని పట్టణలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వాసవీమాత శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, సంఘం సభ్యులు, మహిళా మండలి అధ్యక్షులు వి.త్రివేణి, కార్యదర్శి బూదురి సంగీత, కోశాధికారి ప్రతాప్, హిమబిందు, మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవ రాత్రోత్స వాల్లో భాగంగా 9 రోజులపాటు అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తారని చెప్పారు.

## ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి ఎంపిక పట్ల హర్షం

**- వైకుంఠం జ్యోతి దంపతులను సన్మానించిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ**

**- ఆలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**

**దేవనకొండ, సెప్టెంబరు23, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతిని నియమిస్తూ టీడీపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. వైకుంఠం జ్యోతి ఎంపిక పట్ల రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆలూరుకు వెళ్లి వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతులను వారు పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, పల్లెదొడ్డి రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, రామదాసుగౌడ్, గిడ్డయ్యగౌడ్, రాజగోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులలో క్లాసులు నిర్వహిస్తే చర్యలు.

**చిప్పగిరి మండల విద్యాధికారిని సావిత్రమ్మ**

**చిప్పగిరి, సెప్టెంబర్, 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దసరా సెలవులలో ప్రైవేట్ పాఠశాలల లో ఎటువంటి క్లాసులు నిర్వహించకూడదని ఎంఈఓ సావిత్రమ్మ ప్రైవేట్ యాజమాన్యాలకు తెలిపారు. మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాల లో ప్రైవేట్ క్లాసులు నిర్వహించకూడదని, అలా నిర్వహిస్తే ఆ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకుంటూ, అటువంటి ప్రైవేటు పాఠశాలల అనుమతులను రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ప్రైవేట్ పాఠశాల యజమానులు అందరూ కూడా తప్పనిసరిగా పాటించాలన్నారు.

## పి ఫోర్ సర్వేను వేగవంతం చేయండి.

**: ఎంపీడీవో అల్లా బకాష్**

**చిప్పగిరి, సెప్టెంబర్ ,23, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పి ఫోర్ సర్వేను మరియు హౌసింగ్, ఎనర్జీ ఎస్ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో అల్లా ప్రకాష్ మండల అధికారులను పంచాయతీ కార్యదర్శులను మరియు సచివాలయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సమాచారం అడిగిన వెంటనే బదులు ఇచ్చుటకు సిద్ధంగా ఉండాలన్నారు. పి ఫోర్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిలబడిపోయిన హౌసింగ్ నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు శాతం పెరగాలన్నారు. ప్రభుత్వ సర్వేలన్నీ కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు బాలన్న, జయరాం నాయక్, సిసింద్రీ, సురేంద్ర,ప్రమీల, హరిబాబు సచివాలయ ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు సచివాలయ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రీమాతగా దర్శనమిచ్చిన పెద్దమ్మవ్వ

**ఆస్పరి, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**
దసరా నవరాత్రుల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో పెద్దమ్మ అవ్వ శ్రీగాయత్రీమాతగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవిమాత గాయత్రీమాతగా, రామతీర్థం క్షేత్రంలో వెలసిన గాయత్రీదేవి గాయత్రీమాతగా దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణ పలువురిని ఆకట్టుకున్నారు. ఆలయంలో పూజారి సతీష్‌ఆచారి, రూపమోహన్‌శర్మ, ఆలయంలో అమ్మవారికి గంగాపూజ, పంచామృతాభిషేకం తదితర పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పత్తికొండలో హీరో హీరోయిన్ల సందడి

**పత్తికొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో సినీ హీరో హీరోయన్ సందడి చేశారు. మంగళవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ మాల్ట్ హీరో హీరోయిన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్ ప్రజలను ఆకర్షిస్తున్నది. ఈ కార్యక్రమంలో మాజీ కేడిసిసి వైస్ చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, నాగరత్నమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టీచర్స్‌వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

**వెలుగోడు,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**
ఆల్ ఇండియా ఐడియల్ టీయర్స్ అసోషియేసన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన బనగానపల్లెలో జరిగే టీచర్స్ వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు మోహమ్మద్ సలీం పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని బృందావనం పాఠశాలలో ఐట ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులకు ఐట విధి విధానాలు వివరించారు. సమాజంలో నాణ్యతతో కూడిన విలువల ఆధారిత విద్య కోసం ఐట కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు మంచి విద్యతో పాటు నైతిక విలువలను అలవరుచుకున్నప్పుడే సత్స మాజం అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వక్తలు ఐట బలోపితానికి కృషిచేస్తామన్నారు.

## సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

**హాలహర్వి, సెప్టెంబరు23, ప్రభాతవార్త;**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం సా ్థనిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. పీ-4 సర్వే వల్ల నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి పరచడమే లక్ష్యమన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి పీ-4 సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వే పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## షష్టి ఉత్సవాలను జయప్రదం చేయండి

**- ఆలయ నిర్వాహకుడు విజయ ప్రసాద్‌యాదవ్**

**మద్దికెర, సెప్టెంబరు23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోనిమద్దమ్మకుంట దగ్గర వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో నవంబర్ 25వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే షష్టి ఉత్స వాలను జయప్రదం చేయాలని ఆలయ నిర్వాహకుడు విజయ ప్రసాద్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్ రాఘవేంద్ర సేవలు కొనియాడుతూ వారికి స్వామివారి చిత్రపటం, వస్త్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కారాల శేఖర్, బాబు, విజయ్‌కుమార్, రాజు, రంగస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు..అనుకూల వాతావరణం : మంత్రి బిసి

**: మనోఎయిర్‌క్రాఫ్టు,డలాఫ్ట్ఎయిరో స్పేస్ ప్రతినిదులు బిసితో బేటీ**

**నంద్యాల, సెప్టెంబరు ,23,ప్రభాతవార్తప్రతినిధి**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన పిదప .పెట్టుబడులు వరదల్లా వస్తున్నాయి.. రాష్ట్ర రోడ్డు భవనాలలు, పెట్టుబడులు ,మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డిఅన్నారు. మంగళవారము అమరావతిలో తన చాంబరులో రెండు కంపెనీల ప్రతినిధులు బిసిని కలిశారు.అందులో బాగంగాడలాఫ్ట్ ఎయిరో స్పేస్ కంపెనీ ప్రతినిదులు అయిన దినేష్, నరేస్‌లు అయను కలిశారు. చైన్నైకి చెందిన డలాఫ్ట్ఎయిరో స్పేస్ ప్రవేటు లిమిటెడ్ ప్లైట్‌డైనమిక్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్ హర్డ్ వేర్ సాఫ్ట్‌వేర్ రూపకల్పనలో అనుభవము ఉన్న సంస్థ ప్రతినిదులు కలిశారు. ఎపిలో వ్యవసాయరంగంలోడ్రోన్ టోక్నాలజీ వినియోగము అండ్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు తమ అసక్తిని తెలిపారు. ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకుఅనుకూల వాతావరణం ఉన్నదనిమంత్రి చెప్పారు. సుస్థిరమైన ప్రభుత్వం బలమైన నాయకత్వంతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మోదలైందని మంత్రి చెప్పారు.అలాగే మనో ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసెస్ ప్రతినిది విఘ్నేషమంత్రి బిసిని కలిశారు. 2సిటర్ ,3సిట్టర్ ఎయిర్ క్రాఫ్ట్ ల ఉత్పత్తిలో అనుభవము ఉన్న సంస్థకొయంబత్తూరు కు చెందిన మనో ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసెస్ రాష్ట్రంలోతమ యూనిట్ పెట్టేందుకు తమఅసక్తిని వ్యక్తం చేశారని మంత్రి చెప్పారు. త్వరలో రాష్ట్రంలోఎయిర్ క్రాఫ్ట్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుపూర్తి స్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోపెట్టుబడులు పెట్టేందుకు పూర్తి స్థాయిలోముందుకు వస్తే అయా సంస్థలకు ప్రభుత్వం అన్ని విదాలుగా సహకారము అందిస్తుందని మంత్రి చెప్పారు. అంద్రప్రదేశ్, రాబోయే రోజుల్లో ఏవియేషన్‌హాబ్ మారుతోందని అయనతన అశాబావాన్నివ్యక్తం చేశారు రాష్ట్రంలోఏవియేషన్ రంగంలో పెట్టుబడులుపెట్టడానికి ప్రముఖ సంస్థలు ముందుకు రావంపై సంతోషముమంత్రి బిసి జనార్ధనరెడ్డి వ్యక్తం చేశారు.

# చిన్నతనం నుంచే.. ఉన్నతశిఖరాల వరకు..!

**- మోదీ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణ : బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచిమధు**

**నంద్యాల,సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి**

దేశప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్క రించుకుని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం బొమ్మలసత్రం ఎస్‌పివైరెడ్డి మహిళా డిగ్రీకళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థు లకు మోదీ బాల్యం-కష్టాలు- సాధించిన విజయాలు అనే డాక్యుమెంటరీని ప్రదర్శించరు. ఈ సందర్భంగా నంద్యాలజిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ మోదీ ఒక సాధారణ కుటుంబంలో జన్మించి చిన్నతనంలో టీ అమ్ముతూ జీవన పోరాటం ప్రారంభించా రన్నారు. కష్టాలు,ప్రతికూలతలు ఎంత ఎదురైనా వెనకడుగు వేయకుండ ముందుకు సాగారన్నారు. శ్రమ, క్రమశిక్షణ, ధృడసంకల్పం ఉంటే సాధించలేదని ఏదీ లేదని తన జీవితంలోనే నిరూపించారన్నారు. ఆయన బాల్యం నుంచి ప్రధాని స్థాయికి ఎదగడం ప్రతి విద్యార్థికి ప్రేరణ కావాలన్నారు. మోదీని ఆదర్శంగా తీసుకుని జీవితంలోని ప్రతి రంగంలోను కష్టపడి ముందుకు సాగితే గొప్ప స్థానాలు దక్కించుకోవచ్చునని సూచించారు. మోదీ విజయగాథ మనకు ఒక పాఠమన్నారు. ఎవరు పుట్టుకతో గొప్పవారు కాలేరని, శ్రమిస్తేనే ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చు నన్నారు. చదువులోను, ఉద్యోగాల్లో,



వ్యాపారాల్లోను, సామాజిక సేవలోను మిమ్మల్ని మీరు నిరూపించు కోవాలన్నారు. విజయానికి రహస్యం పట్టుదల అన్నారు. మోదీని ఒక రోల్‌మోడల్‌గా తీసుకుని ముందుకు సాగండి అని విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ కాయల సుధాకర్, ఉపేంద్రరెడ్డి, లక్ష్మీరెడ్డి, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

**కర్నూలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**



దసరా సెలవుల సందర్భంగా సొంత ఊళ్లకు, విహారయాత్రలకు బయ లుదేరే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఇళ్లలో బంగారం, వెండి, నగదు వదిలి వెళ్లరాదని, అవసరమైతే బ్యాంకు లాకర్లలో లేదా నమ్మకమైన బంధువుల వద్ద భద్రపరచాలని సూచించారు. ఇళ్లలో లైట్లు వెలిగించి వెళ్లడం, పొరుగువారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు అమర్చుకోవడం, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.. మంగళవారం ఓర్వకల్ మండలం గుట్టపాడు గ్రామ సమీపంలో ఉన్న జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంట్ వివరాలను యాజమాన్యం, అధికారులను అడిగి తెలుసుకున్నారు.. స్థానికంగా ఎంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని కలెక్టర్ జై రాజ్ ఇస్పత్ యాజమాన్యం తో ఆరా తీశారు. సిఎస్సార్ నిధుల



కింద నంద్యాల చెక్ పోస్ట్ వద్ద నిర్మిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం పార్కును అభివృద్ధి చేయాలని కలెక్టర్ జైరాజ్ ఇస్పాత్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.. ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా లో భాగస్వాములు కావాలని, ఈ అంశంపై జిల్లా ఉపాధి కల్పన అధికారితో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు..అనంతరం జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ లో జరుగుతున్న స్టీల్ ఉత్పత్తిని కలెక్టర్ పరిశీలించారు. అంతకు ముందు ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు వద్ద డ్రోన్ హబ్ కు కేటాయించిన 300 ఎకరాలు కేటాయించిన సందర్భంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్, జైరాజ్ ఇస్పాత్ యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి.. తీవ్రగాయాలు



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్తః**

పాములపాడు మండలం రుద్రవరం సమీపంలో మోటార్‌సైకిల్‌ను ఓ ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానికుల వివరాల మేరకు పాములపాడు గ్రామానికి చెందిన ఇజ్రాయేల్ ఎన్‌ఆర్‌ఈజిఎస్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించుకొని పాములపాడుకు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా రుద్రవరం సమీపంలో ఓ ప్రైవేట్ బస్సు మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టగా తీవ్రగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం పోలీసులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# తహశీల్దార్ కార్యాలయం అకస్మిక తనిఖీచేసి జేసీ విష్ణుచరణ్



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్తః**

ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్న తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం అకస్మికంగా తనిఖీచేసిన జాయింట్ కలెక్టర సి విష్ణుచరణ్. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్య క్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. తద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేయాలంటే గతంలో చాల ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి నెలకొంది. కానీ కూటమి ప్రభుత్వంలో ప్రజలు తమ పడుతున్న బాధలను ఏవరికి భయపడకుండా నేరుగా తమ సమస ్యలను అధికారులకు తెలియజేయడానికి ఈప్రజా వేధికను ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం ప్రజలు ప్రజా వేదికలో ఇచ్చే ఆర్జీలను పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విఆర్వోలకు సూచించారు. ఉయ్యలవాడ మండలంలో ఎక్కువగా భూ సమస్య లపై ఫిర్యాదులు వస్తున్నాయని భూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌బాబు, ఆర్ఐ, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# చుట్టుపక్కల పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకుందాం

**: మన ఆరోగ్యాలను మనమే కాపాడుకుందాం.**

**ఆదోని సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.**

మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుం దామని టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు. టిడిపి మాజీ ఇంచార్జ్ ఆది గుడిసి కృష్ణమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో " స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆదోని" అనే కార్యక్రమంలో." గుడిసె కృష్ణమ్మక్క సేవ సమితి ఆధ్వర్యంలో".. గుడిసె కృష్ణమ్మ అక్క సేవ సైన్యం స్వచ్ఛ భారత్ మిషన్ లో ముందడుగు" గౌరవనీయులైన రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ గారు పాల్గొనడం జరిగింది నేడు గర్ల్స్ హై స్కూల్ పరిసరాల్లో గుడిసె కృష్ణమ్మ అక్క సేవ సైన్యం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్కూల్ పరిసరాలను శుభ్రపరచడం, చెత్త వేరు చేయడం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.గుడిసె కృష్ణమ్మ అక్క



సేవ సైన్యం చూపిన కృషి, సమన్వయం యువతకు, సమాజానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. వారి చురుకైన పాల్గొనటం వలన స్కూల్ పరిసరాలు పూర్తిగా శుభ్రంగా మారాయి, మరియు స్వచ్ఛ భారత్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది.స్వచ్ఛ భారత్ మిషన్ లో వ్యక్తిగతంగా మరియు సమూహంగా పాల్గొని సమాజ పట్ల బాధ్యతను చూపడం గౌరవనీయమైన పని. ఈ కార్యక్రమం ప్రజల్లో పరిశుభ్రత, బాధ్యతపై స్ఫూర్తిని నింపే అవకాశం కలిగించింది...స్వచ్ఛభారత్.. కార్యక్రమంలో పరిసరాలు పరిశుభ్రంగా మరియు మన చుట్టుపక్కల శుభ్రంగా పెట్టుకొని మన యొక్క ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడంలో చాలా కీలకంగా ఉండడం మన బాధ్యత... అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ యొక్క స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని అందరు దృష్టిలో "క్లీన్ అండ్ ఎవరీ గ్రీన్" అనే కార్యక్రమాన్ని కాలనీలో వార్డుల్లో ప్రతి ప్రాంతాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముందుకు రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు శ్రీరాములు మాజీ ఎంపీపీ మురళి, మాజీ సర్పంచ్ కపటి మాధవ్, ఓంకార్ అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్మండెంట్ గుడిసె రామకృష్ణ వడ్డేమాన్ గోపాల్, శాదిక్ వలి, కల్లుబాయి మల్లి, పెసర బండ శంకర్, గనేకల్ మల్లయ్య వెంకట్ నారాయణ లక్ష్మీనారాయణ నాగరాజ్ భరత్ చిట్టి విజయ్ కుప్పగల హనుమంతు ఆంజనేయులు బల్లేకల్ బసవరాజు చంద్ర రాజు పెసర బండ వెంకటేష్ సవారయ్య, నాగనాతనహళ్లి రవి మహదేవ్, పాడేగల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు....

# వైసిపి ప్రభుత్వం పాపాలే నేటి దుస్థితికి కారణాలు : మంత్రి బిసి

**నంద్యాల,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేసిన పాపాల నుండి ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయని వారు చేసిన పాపాల వల్లనే రాష్ట్రంలో రోడ్లు నేటిదుస్థితికి కారణమని రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి సభ్యుల ప్రశ్నలకు సమాదానముగా చెప్పారు. మంగళవారము రోడ్లస్తితి గతులపై చర్చకుగా ఉంగటూరు శాసన సభ్యులు పత్స మట్ల దర్మరాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి బిసి సమాదానము ఇచ్చారు.నాడు వైసిపి ప్రభుత్వంలో అనుభవరాహిత్యము వల్ల ఎలాంటి రోడ్ల మరమ్మత్తులు చేపట్టలేదన్నారు. రోడ్డు వంతెనల కోసంనరాష్ట్రంలోచాలా చోట్ల దర్నాలు అందోళనుచేస్తున్నారు అందు కోసం తెలుగు దేశం ప్రభులత్వం వచ్చిన పిదప 1032 కోట్లతో రోడ్డు మరమ్మత్తు చేపట్టామన్నారు. అయితే నాడు వైసిపి ప్రభుత్వం చిన్న పాటి గుంతను కూడా పూడ్చలేదన్నారు. దీనితో వారి పాపాలు నేటికి మమ్ములు వెంటాడుతున్నాయన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన పిదప పాటోల్‌కింద ఈ 1032 కోట్లు ఖర్చు చేశామన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంయన్‌టిపి కింద తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించక పోవడముతోనే నేడు మనకు ఈదుస్తితి దాపురించింద న్నారు. వారు 5సంవత్సరాలు కాలంలో 1650కోట్లు కట్టలేదన్నారు. నాడు వైసిపి ప్రభుత్వం రూ 1920కోట్లు కట్టి ఉంటే నేడు మనము కొత్తగా 2528కిలో మీటర్లు రోడ్డు వేసుకునేవారమని అయన చెప్పారు. వర్షాకాలము ముగియగనే రాష్ట్రంలో 1430కోట్లతో 352 వంతెనలు నిర్మాణము చేపట్టుతామని అయన సమాదానముఇచ్చారు.

# దెబ్బ తిన్న ఉల్లి పంట ను ఎన్యూమరేషన్ చేయండి

**: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని సెప్టెంబర్ 23 ప్రభాతవార్తః**

ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట ను ఎన్యూమరేషన్ చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు.. మంగళవారం ఆదోని మండలం మదిరే గ్రామంలో ఉల్లి పంట రైతులు సాగు చేసిన ప్రాంతాలను అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు..ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్‌లో ఎలాంటి ఫిర్యా దులు రాకుండా ఎన్యూమరేషన్ ను జాగ్రత్తగా చేయాలన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి ఎకరాకు ఖచ్చితమైన లెక్కలు నమోదు చేసి, పారదర్శకంగా ఎన్యూమరేషన్ చేపట్టాలని సబ్ కలెక్టర్ సూచించారు. అధికారుల నిర్లక్ష్యం లేకుండా, రైతులు నష్టపోకుండా ప్రతీ వివరాన్ని వర్షపాతం నివేదికలతో సరిపోల్చి పరిశీలించాలని స్పష్టం చేశారు. ఇంటి పట్టాల మంజూరుకు అనుకూలమైన స్థలాలను గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదోని మండలంలోని మదిరే గ్రామంలో ఇంటి పట్టా కొరకు దరఖాస్తు చేసుకున్న వివరాలను సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఇంటి పట్టా మంజూరు కొరకు స్థల ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, విఆర్ఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు

**- వైకుంఠం జ్యోతిని ఇంచార్జిగా నియమించినందుకు తెలుగు తమ్ముళ్ల సంబరాలు**

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్‌యాదవ్, యువనాయకులు నారాలోకేష్‌లు ఆలూరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జిగా వైకుంఠం జ్యోతిని నియమించినందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుతమ్ముళ్లు, పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మంగళవారం ఆమె స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నియామకాన్ని తాను ఎంతో గౌరవంగా బాధ్యతగా భావిస్తున్నానని తెలియజేశారు. ఆలూరు నియో జకవర్గంలో పార్టీశ్రేణులకు అన్ని విధాలా అండగా ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులైన



నగరిడోను, వేదవతి త్వరగా పూర్తిచేసే అంశాన్ని చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించుకుని పనులు సాగేలా కృషి చేస్తానని తెలిపారు. రహదారులు, గ్రామాల్లో తాగునీటి వంటి ప్రదాన సమస్యలను మా నాయకుడి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వైకుంఠం జ్యోతి తెలిపారు. వైకుంఠంశివప్రసాద్ మాట్లాడుతూ తన భార్యను నియోజకవర్గానికి ఇంచార్జిగా నియమించినందుకు అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని నియోజకవర్గ అభివృద్ధికోసం అన్ని విధాలా కృషి చేయడానికి ముందుండి శ్రమిస్తానని తెలియజేశారు. పార్టీ కార్యకర్తల అభివృద్ధికి కూడ నిబద్ధంగా ఉండి వారికి అన్ని విధాలా సహాయసహకారం అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల బుజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, ఆస్పరి కృష్ణ, జనసేన కోఆర్డినేటర్ రంజిత్, దేవనకొండ మాజీ జెడ్‌పిటిసి ఉచ్చిరప్ప, బెంగళూరు కిషోర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కురువజయరాం, పరమారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మైనార్టీలకు ఒక రూపాయి ఇవ్వనివారు ప్రశ్నించడమా?

**: ఇమాములు, మౌజన్‌లకు గౌరవవేతనాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబాబే**

**- శాసనమండలిలో సమావేశంలో మంత్రి ఫరూక్**

**నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి**



మైనార్టీలకు బిసికు బడ్జెట్ లేకుండ చేసిందెవరని, బడ్జెట సంక్షేమ కార్యక్రమాల్లో కలిపి బడ్జెట్‌ను నాశనం చేసింది మీరు అంటూ రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ శాసన మండలిలో వైకాపా ఎంఎల్‌సిలకు చురకలం టించారు. మంగళవారం జరిగిన శాసనమండల సమావేశంలో వైకాపా ఎంఎల్‌సి ఇసాక్‌బాష మైనార్టీలకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డు, ఉర్దూ అకాడమీ తదితర అంశాలకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తారు. వైకాపా సభ్యులు అడిగినప్రశ్నలకు మైనార్టీ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ఘాటుగా సమాధానం ఇస్తూ ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో మైనార్టీలకు జరిగిన అన్యాయాన్ని వివరించి చురకలంటించారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ఎన్‌టిఆర్, చంద్రబాబుతోనే మైనార్టీల సంక్షేమానికి పునాదులు పడ్డాయని మంత్రి ఫరూక్ న్నారు. అప్పటివరకు మైనార్టీలకు ఒక రూపాయి ఏమైనా ఉన్నదా, బడ్జెట్ ఏమైనా కేటాయించారా అని ప్రశ్నించారు. ఇమాములు, మౌజన్లకు గౌరవవేతనాలు ప్రవేశపెట్టిందే చంద్రబాబు అని ,మీరుఏమైనా పెట్టారా, రూపాయి ఇచ్చారా అటూ ఎంఎల్‌సిలపై మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2014-2019లో 86,332మందికి రుణసాయం అందించామని, 2019-2024 మధ్య ఐదేళ్లలో మైనార్టీ లబ్ధిదారులకు రూపాయి ఇవ్వలేదన్నారు. అది రికార్డెడ్ కావాలంటే మీకు పంపిస్తానని అంటూ వైకాపా సభ్యులకు అధికారికలెక్కలను చూపించారు. వక్ఫ్‌బోర్డు వేయడం జరిగిందని,సెంట్రల్‌యాక్ట్ వచ్చినా వక్పబోర్డును చంద్రబాబు ధైర్యంగా వేశారని, దేశంలో ఎవరు వేయ్యలేదని, వక్ఫ్ బోర్డునుస్ట్రీమ్‌లైన్ చేసేందే తాము అన్నారు. ఇమాములు, మౌజన్లు, ఫాస్టర్లకు గౌరవవేతనాలు ఇచ్చామని, ఇవన్ని తామే చేశామని,మీరు ఏమైనా చేశారా అని అడిగారు. వాస్తవాలను గుర్తించాలని వైకాపా ఎంఎల్‌సిలను ఉద్దేశించి మైనార్టీ మంత్రి ఘాటుగా హితవు పలికారు. ప్రస్తుత ఏడాదిలో 86,000కు పైగా దరఖాస్తులు రుణాల కోసం వచ్చాయని, 19,790మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించామని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అందరికీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# బ్రహ్మచారిణి అలంకరణలో శ్రీచౌడేశ్వరీదేవి



**బనగానపల్లె, సెప్టెంబర్ 23, ప్రభాతవార్తః**

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులో భాగంగా రెండవరోజు అమ్మవారిని ప్రాతకాలం నుండే మేలుకొల్పుచేసి అభిషేక నిత్యార్చణ విశేషపూజ కృతువులు చండీపారాయణ నిర్వహించారు యాగశాల నందు ఆలయ వేదపండితుల అర్చకుల ఆధ్వర్యంలో అవాహిత దేవతాపూజలు చండీపారాయణం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారి ఉత ్సవమూర్తి రెండవరోజు బ్రహ్మచారిణి అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా సాయంత్రం ప్రాకార రథోత ్సవం నిర్వహించడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి మరియు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

# ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు




**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా మెడికల్ కాలేజి యందు ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన , వకృత్వ పోటీల లో గెలుపొందిన వారికి మంగళవారం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపల్ డా.సాయి సుధీర్ మరియు ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. మెడికల్ కాలేజీలోని ఫార్మకాలజీ విభాగము లోని "ఔషధ దుష్ప్రభావాల పర్యవేక్షణ కేంద్రం" ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 23 వరకు 5 వ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మందుల వల్ల ఏదైనా దుష్ప్రభావాలకు గురి అయితే టోల్ ఫ్రీ నంబర్ 18001803024 కు ఫోన్ చేయాలని లేదా ఫార్మకాలజి విభాగం ఏఎంసి సెంటర్ కు తెలపాలని కోరారు . ఈ వారోత్సవాల సందర్భంగా మందుల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగించడం జరిగింది.ఈ బహుమతి ప్రధాన కార్యక్రమం లో ఫార్మా కాలజీ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లల సంరక్షణ సంస్థలపై పర్యవేక్షణ అవసరం

**కర్నూలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**



జిల్లాలోని 11 చిన్నపిల్లల సంరక్షణ సంస్థలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్ డాక్టర్ బి.నవ్య ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ ఇన్స్పెక్టింగ్ కమిటీ తొలి సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలకు అందిస్తున్న వసతులు, ఆహారం, ఆరోగ్య పరిరక్షణ, చదువు, పారిశుద్ధం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. జిల్లాలోని 6 సీసీఐఎస్ ఇప్పటికే ఆమోదం పొందగా, మిగిలిన 5ను త్వరగా ఇన్స్పెక్ట్ చేయాలని ఆదేశించారు. తాను కూడా ఇన్స్పెక్షన్లలో పాల్గొంటానని తెలిపారు. సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి పి.విజయ, మెంబర్ సెక్రటరీ టి.శారదతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.